శ్రీ అమృత సంజీవన ధన్వంతరి స్తోత్రమ్

- భావార్థముతో -



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ అమృత సంజీవన ధన్వంతరి స్తోత్రమ్

- భావార్థముతో -

01. నమో నమో విశ్వవిభావనాయ
నమో నమో లోకసుఖప్రదాయ।
నమో నమో విశ్వసృజేశ్వరాయ
నమో నమో ముక్తివరప్రదాయ॥

సమస్త విశ్వమును సంరక్షిస్తూ, ఈ విశ్వములోని జీవులందరినీ సంతోష స్థితిలో ఉంచుతూ, సమస్త విశ్వాన్ని పాలిస్తూ, ముక్తిప్రదాత అయిన శ్రీ మహా ధన్వంతరికి నమస్కరిస్తున్నాను.

02. నమో నమస్తేఖిలలోకపాయ
నమో నమస్తేఖిలకామదాయ।
నమో నమస్తేఖిలకారణాయ
నమో నమస్తే ఖిలరక్షకాయ॥

సమస్త విశ్వమును సృజించి, మాకు సమస్త కోరికలను ప్రసాదించి, అన్ని కార్యములకు కారణభూతుడై, సమస్త విశ్వమును సంరక్షించే శ్రీ మహా ధన్వంతరికి నమస్కరిస్తున్నాను.

03. నమో నమస్తే సకలార్తిహర్త్రే
నమో నమస్తే విరుజః ప్రకర్త్రే।
నమో నమస్తే ఖిలవిశ్వధర్త్రే
నమో నమస్తే ఖిలలోకభర్త్రే॥

సమస్త విశ్వమును లయము చేసి, పశువుల మందలను సృష్టించి, సమస్త విశ్వమును భరించి, సమస్త విశ్వముకంటే ప్రతిభావంతుడైన శ్రీ మహా ధన్వంతరికి నమస్కరిస్తున్నాను.

04.సృష్టం దేవ చరాచరం జగదిదం బ్రహ్మస్వరూపేణ తే
సర్వం తత్పరిపాల్యతే జగదిదం విష్ణుస్వరూపేణ తే।
విశ్వం సంహితయే తదేవ నిఖిలం రుద్రస్వరూపేణ తే
సంసిచ్యామృతశీకరైర్హర మహారిష్టం చిరం జీవయ॥

బ్రహ్మదేవునిగా, ఈ విశ్వమును స్థిర చరాది ప్రాణులతో సృష్టించి, సృష్టించబడిన విశ్వమును శ్రీ మహా విష్ణువుగా పాలిస్తూ, రుద్రుని రూపములో ఈ విశ్వమును లయము చేస్తూ, అందరిపై అమృతమును సంప్రోక్షిస్తూ, సకల బాధలను తొలగించే శ్రీ మహా ధన్వంతరి కి నమస్కరిస్తున్నాను.

05. యో ధన్వంతరి సంజ్ఞయా నిగదితః క్షీరాబ్ధితో నిఃసృతో
హస్తాభ్యాం జనజీవనాయ కలశం పీయూషపూర్ణం దధత్।
ఆయుర్వేద మరీరచజ్జ,నరుజాం నాశాయస త్వం ముదా
సంసిచ్యామృతశీకరరైర్హర మహారిష్టం చిరం జీవయ॥

ధన్వంతరీ స్వరూపముతో, క్షీర సముద్ర మధన సమయములో ఆవిర్భవించి, సమస్త జీవులను చేతులలో ఒక కలశ రూపములో ధరించి, మాకు ప్రసాదించి, జీవుల వ్యాధులను తొలగించే ఆయుర్వేదమును మాకు వరముగా ప్రసాదించి, అమృతమును చిలకరించడం ద్వారా, వ్యాధులు లేని దీర్ఘాయుష్షును ప్రసాదించే శ్రీ మహా ధన్వంతరి కి నమస్కరిస్తున్నాను.

06. స్త్రీరూపం వరభూషణాంబరధరం త్రైలోక్య సమ్మోహనం
కృత్వా పాయయతి స్మయః సురగణాన్పీయూషమత్యుత్తమమ్।
చక్రే దైత్యగణాన్ సుధావిరహితాన్ సమ్మోద సత్వం ముదా
సంసిచ్యామృతశీకరరైర్హర మహారిష్టం చిరం జీవయ॥

అనేక ఆభరణములను ధరించి, పట్టు వస్త్రమును ధరించి, సౌందర్యవతిగా, దేవతలకు అమృతము పంచి, దేవతలచే ఆకర్షించబడి, అమృతమును చిలకరించడం ద్వారా, వ్యాధులు లేని దీర్ఘాయుష్షును ప్రసాదించే శ్రీ మహా ధన్వంతరికి నమస్కరిస్తున్నాను.

07. చాక్షుషోదధిసంప్లావ భూవేదప ఝుషాకృతే।
సించ సించామృతకణైశ్చిరం జీవయ జీవయ॥

తన నేత్రములనుండి ఔషధ మూలికలను భూమిపై ప్రసరింపచేయగా, వాటిపై అమృతమును చిలకరించడం ద్వారా, వ్యాధులు లేని దీర్ఘాయుష్షును ప్రసాదించే శ్రీ మహాధన్వంతరికి నమస్కరిస్తున్నాను.

08. పృష్ఠమందరనిఘూర్ణనిద్రాక్ష కమఠాకృతే।
సించ సించామృతకణైశ్చిరం జీవయ జీవయ॥

క్షీర సాగర మథన సమయంలో చలించిపోతున్న మందర పర్వతమును కూర్మరూపుడై స్థిరపరచి, అమృతమును చిలకరించడం ద్వారా, వ్యాధులు లేని దీర్ఘాయుష్షను ప్రసాదించే శ్రీ మహాధన్వంతరి కి నమస్కరిస్తున్నాను.

09. యాంచాచ్ఛలబలిత్రాసముక్తనిర్జర వామన।
సించ సించామృతకణైశ్చిరం జీవయ జీవయ॥

వామనావతారంలో యాగ క్షేత్రములో బలి చక్రవర్తియొక్క ఆందోళనను తొలగించి, ముక్తి ప్రసాదించి, అమృతమును చిలకరించడం ద్వారా, వ్యాధులు లేని దీర్ఘాయుష్షను ప్రసాదించే శ్రీ మహా ధన్వంతరి కి నమస్కరిస్తున్నాను.

10. ధరోద్ధార హిరణ్యాక్షఘాత క్రోడాకృతే ప్రభో।
సించ సించామృతకణైశ్చిరం జీవయ జీవయ॥

భూదేవిని దొంగిలించి పారిపోతున్న హిరణ్యాక్షుని వరాహావతారంలో వెంబడించి నిర్జించి, అమృతమును చిలకరించడం ద్వారా, వ్యాధులు లేని దీర్ఘాయుష్షను ప్రసాదించే శ్రీ మహా ధన్వంతరి కి నమస్కరిస్తున్నాను.

11. భక్తత్రాసవినాశాత్తచండత్వ నృహరే విభో।
సించ సించామృతకణైశ్చిరం జీవయ జీవయ॥

తన భక్తులను రక్షించడానికి, నృసింహావతారంలో ఆవిర్భవించి భక్తుల బాధలను తొలగించి, అమృతమును చిలకరించడం ద్వారా, వ్యాధులు లేని దీర్ఘాయుష్షను ప్రసాదించే శ్రీ మహా ధన్వంతరి కి నమస్కరిస్తున్నాను.

12. క్షత్రియారణ్యసంఛేద కుఠారకరరైణుక।
సించ సించామృతకణైశ్చిరం జీవయ జీవయ॥

పరశురాముని అవతారంలో, రేణుకామాత తనయునిగా తన గండ్ర గొడ్డలితో క్షత్రియులపై దండెత్తి, అమృతమును చిలకరించడం ద్వారా, వ్యాధులు లేని దీర్ఘాయుష్షును ప్రసాదించే శ్రీ మహా ధన్వంతరి కి నమస్కరిస్తున్నాను.

13. రక్షోరాజప్రతాపాబ్ధి శోషణాశుగ రాఘవ।
సించ సించామృతకణైశ్చిరం జీవయ జీవయ॥

రామావతారంలో సముద్రుని ఇంకింపచేసి, వారధిని నిర్మించి, సీతా మాతను కాపాడి, అమృతమును చిలకరించడం ద్వారా, వ్యాధులు లేని దీర్ఘాయుష్షును ప్రసాదించే శ్రీ మహా ధన్వంతరి కి నమస్కరిస్తున్నాను.

14. భూభారాసురసందోహకాలాగ్నే రుక్మిణీపతే।
సించ సించామృతకణైశ్చిరం జీవయ జీవయ॥

ఈ సంసారమును ఆక్రమించుకున్న అసురులను దావాగ్ని వలె కృష్ణావతార రూపంలో సంహరించి, అమృతమును చిలకరించడం ద్వారా, వ్యాధులు లేని దీర్ఘాయుష్షును ప్రసాదించే శ్రీ మహా ధన్వంతరి కి నమస్కరిస్తున్నాను.

15. వేదమార్గరతానర్హవిభ్రాంత్యైర్బుద్ధరూపధృక్।
సించ సించామృతకణైశ్చిరం జీవయ జీవయ॥

అజ్ఞాన మార్గం వైపు పయనిస్తున్న రథాన్ని బుద్ధుని రూపములో జ్ఞానముతో నిండిన వేద మార్గమువైపు మళ్లించి, అమృతమును చిలకరించడం ద్వారా, వ్యాధులు లేని దీర్ఘాయుష్షును ప్రసాదించే శ్రీ మహా ధన్వంతరి కి నమస్కరిస్తున్నాను.

16. కలివర్ణాశ్రమాస్పష్టధర్మర్ద్యై కల్కిరూపభాక్।
సించ సించామృతకణైశ్చిరం జీవయ జీవయ॥

కల్కి రూపములో కలియుగములో వర్ణాశ్రమ వ్యవస్థను స్థాపించి, సుస్పష్టమైన ధర్మ మార్గమును ఏర్పరచి, అమృతమును చిలకరించడం ద్వారా, వ్యాధులు లేని దీర్ఘాయుష్షును ప్రసాదించే శ్రీ మహా ధన్వంతరి కి నమస్కరిస్తున్నాను.

17. అసాధ్యాః కష్టసాధ్యా యే మహారోగా భయంకరాః।
ఛిందితానాశు చక్రేణ చిరం జీవయ జీవయ॥

భగవంతునిగా, నయము చేయడానికి కష్టతరమైన దీర్ఘకాలపు విష వ్యాధులను తన చక్రముతో ఖండిస్తూ, దీర్ఘాయుష్షును ప్రసాదించే శ్రీ మహా ధన్వంతరి కి నమస్కరిస్తున్నాను.

18. అల్పమృత్యుం చాపమృత్యుం మహోత్పాతానుపద్రవాన్।
భింది భింది గదాఘాతైశ్చిరం జీవయ జీవయ॥

అతి త్వరగా ప్రబలే అంటు వ్యాధులను తన గదతో పిండి పిండి చేసి, అకాల మృత్యువును, దుర్ఘటనలను నివారించి, దీర్ఘాయుష్షును ప్రసాదించే శ్రీ మహా ధన్వంతరి కి నమస్కరిస్తున్నాను.

19. అహం నజానే కిమపి త్వదన్యా
త్వమాశ్రయే నాథ పదాంబుజం తే।
కురుష్వ తద్యన్మనసీప్సితం తే
సుకర్మణా కేన సమక్షమీయామ్॥

నీవు తప్ప నాకెవరూ వేరే లేరు. నీ పాద పద్మములే నాకు శరణు. నీ అభీష్టము ప్రకారము, నీ లీలలను మాపై ప్రసరింప చేయవలసినదిగా శ్రీ మహా ధన్వంతరిని ప్రార్థిస్తున్నాను.

20. త్వమేవ తాతో జననీ త్వమేవ
త్వమేవ నాథశ్చ త్వమేవ బంధుః।
విద్యాధనాగారకులం త్వమేవ
త్వమేవ సర్వ మమ దేవ దేవ॥

నీవే తండ్రివి. నీవే తల్లివి. నీవే నాధుడవు. నీవే బంధుడవు. నీవే నా విద్య. నీవే నా ధనము. నీవే నా కులము. ఓ జగదీశ్వరా నా సర్వస్వము నీవే.

21. న మేపరాధం ప్రవిలోకయ ప్రభో
అపరాధసింధోశ్చ దయానిధిస్త్వమ్।
తాతేన దుష్టోపి సుతః సురక్షతే
దయాలుతా తేవతు సర్వదాస్మాన్॥

అనేకానేకమైన నేను చేసిన తప్పులను మన్నించి క్షమించి, ఓ దయా సముద్రుడా! తండ్రి తన బిడ్డలను దుష్టులనుండి కాపాడినట్లుగా నన్ను కరుణించి అనుగ్రహించు.

22. అహహ విస్మర నాథ న మాం సదా
కరుణయా నిజయా పరిపూరితః।
భువి భవాన్ యది మే న హి రక్షకః
కథమహో మమజీవనమత్ర వై॥

స్వామీ! నన్ను ఎప్పటికీ మరచిపోకుండా, నీ అపారమైన కరుణను నాపై ఎప్పటికీ ప్రసరించు. ఈ ప్రపంచములో నీవు తప్ప నాకు వేరే దిక్కు ఎవరు ఉన్నారు తండ్రీ.

23. దహ దహ కృపయా త్వం వ్యాధిజాలం విశాలం
హర హర కరవాలం చాల్పమృత్యోః కరాలమ్।
నిజ జనపరిపాలం త్వాం భజే భావయాలం
కురు కురు బహుకాలం జీవితం మే సదాలమ్॥

ఈ భయంకరమైన విష వ్యాధులనే వలను దహించి, మమ్ము కబళిస్తున్న అకాల మృత్యువును ధ్వంసము చేసి, నిరంతరము నిన్నే స్మరించే నన్ను రక్షించి, నన్ను దృఢపరచి, వ్యాధిరహిత దీర్ఘాయుష్షును ప్రసాదించ వలసినదిగా ప్రార్థిస్తున్నాను.

మంత్రం

క్లీం శ్రీం క్లీం శ్రీం నమో భగవతే జనార్ధనాయ
సకల దురితాని నాశయ నాశయ।
క్ష్రౌం ఆరోగ్యం కురు కురు హ్రీం
దీర్ఘమాయుర్దేహి దేహి స్వాహా॥

క్లీం శ్రీం క్లీం శ్రీం బీజమంత్రరూపుడైన జనార్ధనుడు నా బాధలన్నిటినీ తొలగించి, క్ష్రౌంకారరూపుడు ఆరోగ్యమును, హ్రీంకార రూపుడు దీర్ఘాయుష్షును ప్రసాదించుగాక.

ఫలశ్రుతిః

అస్య ధారణతో జాపాదల్పమృత్యుః ప్రశామ్యతి।
గర్భరక్షాకరం స్త్రీనాం బాలానాం జీవనం పరమ్॥

అద్భుతమైన ఈ స్తోత్రాన్ని పఠించినా, విన్నా అపమృత్యు దోషాలు తొలగి పోతాయి. స్త్రీల గర్భ దోషాలు తొలగిపోతాయి. పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది.

సర్వే రోగా వినశ్యంతి సర్వా బాధా ప్రశామ్యతి।
కుదృష్టిజం భయం నశ్యేత్ తథా ప్రేతాదిజం భయమ్॥

వ్యాధులన్నీ నివారింపబడి, బాధలన్నీ తొలగిపోయి, చెడు దృష్టి నివారింపబడి, ప్రేతాది బాధలు తొలగి పోతాయి.

ఇతి సుదర్శన సంహితోక్తం – అమృత సంజీవన ధన్వంతరి స్తోత్రమ్

// ఇతి సంపూర్ణమ్ //

– – – = – – –

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.–944 044 9650, 994 994 1430)

Kiron Type Institute